APTEL/2008/28200

## ఆ పరిస్థితి వస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా: దానం నాగేందర్

కాగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 12 నుంచి 14 సీట్లు వస్తాయని దానం నాగేందర్ ధీమా వ్యక్తంచేశారు. రేవంత్ రెడ్డి బీజేపీలో చేరుతారని జరుగుతున్న విష ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. తాను ఎంపీగా గెలిచినా.. ఖైరతాబాద్ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్. సికింద్రాబాద్ ఎంపీగా గెలిచినా ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని చెప్పారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేని పరిస్థితి వస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటానన్నారు. విద్వేషపూరిత రాజకీయాలతో లబ్ధి పొందాలనుకునే వారికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. దేశంలో అనేక సంస్థలను స్థాపించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## 106 మంది ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్, ఏప్రిల్ 19 : ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్ధిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్ధిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ప్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు.

సంపుటి: 15 సంచిక : 306 కరీంనగర్ శనివారం, ఏప్రిల్ 20, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# కారు షెడ్డు నుంచి రాదు



మహబూబ్ నగర్, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ కారు కారు షెడ్డు నుంచి బయటకు రాదు.. పాడైపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. "20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నారు. ఇక్కడ కాపలా ఉన్నది రేవంత్‌రెడ్డి. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలి?" అని రేవంత్ ప్రశ్నించారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. పార్లమెంటులో నిద్రపోవడానికి బీఆర్ఎస్ కు ఓటు వేయాలా అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని.. తనకు ఎమ్మెల్యేలను కాపాడుకునే శక్తి ఉందన్నారు సీఎం. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ పార్టీ నేతలతో మాట్లాడారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి దశ పోలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 : లోక్‌సభ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌లో పలు చోట్ల సమస్యలు తలెత్తాయి. మణిపూర్‌లో పలు పోలింగ్‌బూత్‌లపై దుండగులు దాడి చేశారు. ఫలితంగా 5 చోట్ల కాసేపు ఓటింగ్‌కి అంతరాయం కలిగింది. ఇక అసోంలోనూ అనూహ్య ఘటన జరిగింది. ఇవీఎంలను తీసుకెళ్తున్న కార్ నదిలో మునిగిపోయింది. ఉన్నట్టుండి నదిలో నీటి మట్టం పెరగడం వల్ల ఒక్కసారిగా వాహనం మునిగిపోయింది. ఓ మెకనైజ్డ్ బోట్‌లో ఈ కార్ ఉంది. హఠాత్తుగా నీటి ఉద్ధృతి పెరగడం వల్ల ఆ పడవ మునిగిపోయింది. దాంతో పాటు ఆ కార్ కూడా నీటిలో మునిగింది. లఖింపూర్ నియోజకవర్గంలో జరిగిందీ ఘటన. కార్ డ్రైవర్, పోలింగ్ ఆఫీసర్ కూడా నీటిలో మునిగిపోయారు. కానీ కార్ ఎలాగోలా తప్పించుకుని బయటకు వచ్చారు. ఇవీఎం లో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల దాన్ని మార్చేయాలని అధికారులు భావించారు. ఈ ఈవీఎమ్‌ని తీసుకొస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. అక్కడి సిబ్బంది వెంటనే స్పందించి కార్‌లోని ఈవీఎమ్‌ని సేఫ్‌గా బయటకు తీసుకొచ్చారు. "దియోవని నదిలో ఓ మెకనైజ్డ్ బోట్‌లో ప్రయాణిస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఉన్నట్టుండి నీటి ప్రవాహం పెరిగింది. ఫలితంగా పడవ మునిగిపోయింది. దాంతో పాటు కార్ కూడా నీటిలో మునిగిపోయింది. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిస్టమ్ వెంటనే అప్రమత్తమైంది. కార్‌ని నీళ్లలో నుంచి బయటకు తీసింది. రీప్లేస్ చేయాలనుకున్న ఈవీఎమ్ ఈ ప్రమాదంలో పాక్షికంగా ధ్వంసమైంది"

సాంకేతిక సమస్యలు



2024 లోక్‌సభ ఎన్నికల మొదటి దశ ఓటింగ్ బీహార్‌లో జరిగింది. బీహార్‌లోని 4 లోక్‌సభ స్థానాలకు తొలి దశలో ఓటింగ్ పూర్తైంది. అయితే ఓటింగ్ సందర్భంగా షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి, ఔరంగాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఔరంగాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే నెహుటా గ్రామంలో ప్రజలు ఓటింగ్‌ను బహిష్కరించారు. ఓటు వేయకపోవడానికి గల కారణాలను కూడా చెప్పారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బూత్‌లో ఉదయం 7 గంటల నుంచి కేవలం 3 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈ గ్రామం గురించి తెలుసుకొని ఓటు వేయకపోవడానికి గల కారణాలను కూడా తెలుసుకుందాం. గ్రామంలోని బూత్ నంబర్ 97లో ఉదయం 7 గంటల వరకు కేవలం 3 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ మొత్తం ఓటర్లను పరిశీలిస్తే 944 మంది ఓటర్లు ఉండగా, అందులో 524 మంది పురుషులు, 420 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటు వేసేందుకు ప్రజలు బూత్‌కు రాకపోవడంపై పోలింగ్ అధికారులతో మాట్లాడగా.. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని చెప్పారు.

ఓటింగ్ వేసిన ప్రముఖులు

దేశంలో తొలి విడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుంది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్?లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.

# దేశంలో ఇప్పటికీ ఎస్సీలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



న్యూఢిల్లీ ఏప్రిల్ 19 : దేశంలో ఇప్పటికీ ఎస్సీలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. షెడ్యూల్ కులం, షెడ్యూల్ ట్రయిబ్ అయినందుకు బిజెపి ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కొవింద్, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లను అగౌరవపరిచిందన్నారు. రామ మందిర శిలాప్రతిష్ఠాపన ఉత్సవానికి ద్రౌపది ముర్మును ఆహ్వానించలేదు. కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి కూడా ఆమెను పిలువలేదు. కాగా కొత్త పార్లమెంటు భవన శంకు స్థాపనకు కూడా కొవింద్ ను అనుమతించలేదన్నారు." ఒకవేళ నేను అయోధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి వెళ్లి ఉంటే వారు సహించేవారా?" అని ప్రశ్నించారు. మోడీ తాము 400కు పైగా పార్లమెంటు సీట్లను సాధిస్తామని అనడం అంతా చెత్త. తాను మూడోసారి అధికారంలోకి వస్తానని కలలు కంటున్నారు. కానీ అది సాధ్యం కాదు. ఎందుకంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఖర్గే స్పష్టం చేశారు. వారిని మరో గెలిపించే విషయంలో హెచ్చరికగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. వారు మరోసారి అధికారం చేజిక్కించుకుంటే రాజ్యాంగాన్నే మార్చేస్తారని అన్నారు. ఇప్పటికే వారీ విషయం గురించి మాట్లాడుతున్నారని అన్నారు.రామ మందిరంలోకి ఎవరైనా వెళ్లాలనుకుంటే ఎప్పుడైనా వెళ్లవచ్చు?మోడీ ఏమీ పూజారి కాదు. విగ్రహ ప్రతిష్ఠాపనలో మోడీ అగ్రత్వం ఎందుకు తీసుకున్నాడు? ?అదంతా రాజకీయ ఉద్దేశ్యంతో చేసిందే. ఆలయానికి సంబంధించినంత వరకు మూడింట ఇంకా ఒక వంతు పనులు పూర్తే కాలేదు?అదంతా ఓ రాజకీయ కార్యక్రమమే కానీ ఆధ్యాత్మిక కార్యక్రమం కాదని ఖర్గే వివరించారు. మా కులం జనులను నేటికీ చాలా గుళ్లలోకి అనుమతించడం లేదు. కొన్ని గ్రామాల్లో నైతే త్రాగు నీరు, విద్య వంటి వాటికి దూరంగా ఉంచుతున్నారు. మా కులం పెళ్లి కొడుకును గుర్రాల మీద ఊరేగింపుగా వెళ్లడాన్ని కూడా అనుమతించడం లేదు. వారు అలాంటి వారిని కిందికి లాగేసి మరీ బాదుతున్నారు. ఇలాంటి స్థితిలో నేను మందిర విగ్రహ ప్రతిష్ఠాపనకు వెళ్లాలా? " అని ఖర్గే చెప్పుకొచ్చారు.

# ఓటు వేయకుండా తిరిగి వెళ్లకండి.. దీదీ 'సిటిజన్‌షిప్' వార్నింగ్



కోల్‌కతా: ఈద్ సెలబ్రేషన్స్ కోసం బెంగాల్ వచ్చిన వలస కార్మికులు ఓటు వేయకుండా మాత్రం తిరిగి వెళ్లవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. ముర్షిదాబాద్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో సీఎం మాట్లాడుతూ, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం తిరిగి కేంద్రంలో అధికారంలోకి వస్తే ఓటు వేయని వాళ్ల (వలస కార్మికుల) ఆధార్ కార్డులు, పౌరసత్వాన్ని ఊడ లాక్కుంటుందని హెచ్చరించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తున్న మమతా బెనర్జీ ఇదే విషయాన్ని ఎన్నికల ప్రచారసభలో పునరుద్ఘాటించారు. సీఏఏను రాష్ట్రంలో అమలు కానీయమని, అసోంలో అమలు చేస్తే అనేక మంది చనిపోయారని అన్నారు. "ఇప్పుడు ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) విషయం కూడా వాళ్లు (బీజేపీ) ఇప్పుడు మాట్లాడుతున్నారు.



నామినేషన్ పత్రంపై సంతకం చేస్తున్న చేవెళ్ల బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు.



పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేసిన గడ్డం వంశీకృష్ణ.

# ఎలక్టోరల్ బాండ్ల విరాళాలను కాంగ్రెస్ తీసుకుంది.. అదీ దోపిడేనా: అమిత్ షా



ఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లపై ప్రతిపక్ష పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఎలక్టోరల్ బాండ్ల పథకం అతి పెద్ద దోపిడీగా అభివర్ణించడాన్ని షా తప్పుబట్టారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ "ప్రతిపక్ష పార్టీలు ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని దోపిడీగా.. ప్రధాని మోదీని అవినీతికి ఛాంపియన్ అని అభివర్ణించాయి. ఆయా పార్టీలు కూడా బాండ్ల ద్వారా విరాళాలు పొందారు. ప్రతిపక్ష పార్టీలు చేసింది కూడా దోపిడేనా.. ఈ విషయంపై రాహుల్ క్లారిటీ ఇవ్వాలి. మా ఎంపీల సంఖ్యకు అనుగుణంగా బీజేపీకి ఎక్కువగా విరాళాలు అందాయి. ప్రతిపక్షాల్లాగా అవినీతి చేసి డబ్బులు కూడబెట్టుకోలేదు" అని షా అన్నారు. పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నాయనే కారణంతో ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 15న రద్దు చేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, ఏకపక్షమని రాజకీయ పార్టీలు, దాతల మధ్య క్విడ్ ప్రోకోకు దారితీయవచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. గడిచిన 5 ఏళ్లలో పలు రాజకీయ పార్టీలకు వెళ్లిన ఎలక్టోరల్ బాండ్ల విషయాలు బయటపెట్టాలని సుప్రీం కోర్టు ఎస్బీఐను ఆదేశించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఎస్బీఐ ఓ పెన్ డ్రైవ్‌లో బాండ్ల వివరాలను భారత ఎన్నికల కమిషన్‌కి సమర్పించింది. 2019 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 15, 2024 మధ్య కాలంలో మొత్తం 22,217 ఎలక్టోరల్ బాండ్‌లు జారీ చేశామని అఫిడవిట్‌లో ఉంది.

# 22 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర



హైదరాబాద్, ఏప్రిల్ 19 : లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 22 నుంచి మే 10 వరకూ గులాబీ బాస్ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం సహా బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ.. వారితో మమేకమయ్యేలా ప్రచారం సాగించనున్నారు. యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్గాలు ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో గులాబీ బాస్ బస్సు యాత్ర పర్మిషన్ పై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ను బీఆర్ఎస్ నాయకులు వాసుదేవారెడ్డి శుక్రవారం కలిశారు. బస్సు యాత్ర వివరాలను ఆయన వికాస్ రాజ్ కు అందజేశారు. యాత్రకు సంబంధించి భద్రతా చర్యలు తీసుకోవాలని.. పోలీసులు సహకారం అందించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవారెడ్డి కోరారు.ఈ నెల 22 నుంచి మే 10వ తేదీ వరకూ బస్సు యాత్ర సాగనుంది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 3 - 4 నియోజకవర్గాల్లో రోడ్ షోలు ఉంటాయని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. యాత్రకు సంబంధించి రూట్ మ్యాప్, ప్రదేశాలను నాయకులే కూర్చొని నిర్ణయించాలని శుక్రవారం జరిగిన సమావేశంలో కేసీఆర్ సూచించారు.



పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ స్థానానికి బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థిగా నామినేషన్ (రెండు సెట్ లు) దాఖలు చేసిన కొప్పుల ఈశ్వర్.

# ఈనెల 22వ నామినేషన్ మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ దాఖలు

## హాజరుకానున్న ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపు



హైదరాబాద్ మల్కాజ్గిరి ఏప్రిల్ 19 తెలంగాణ నుండి ఫోకస్ : ఈనెల 22న మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అంతాయిపల్లి లో సభ నిర్వహణ ఏర్పాటు చేశామన్నారు అనంతరం సభాస్థలిని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాటు కలిసి పరిశీలించిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి సభాస్థలిని పరిశీలించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ ముజీబుద్దీన్, తూంకుంట, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ .

# ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన రంజిత్‌రెడ్డి

## ఒకే రోజు ఎనిమిది ప్రదేశాల్లో క్యాంపెయిన్

## ఎర్రటి ఎండలోనూ ప్రజల చెంతకు - ప్రచారంలో ఆదరిస్తున్న ప్రజలు



హైదరాబాద్ తాండూర్ ఏప్రిల్, తెలంగాణ నుండి ఫోకస్ : తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో విస్తృత ప్రచారం. లిఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, స్థానిక నాయకులతో ముందుకు సాగుతున్న రంజిత్ రెడ్డి చేవెళ్ళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్? జి. రంజిత్ రెడ్డి జోరు పెంచారు. టికెట్ ప్రకటించిందే ఆలస్యంగా పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి ఊరు, వాడ తిరుగుతున్నారు. ఇప్పటివరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు చుట్టేయగాదాదాపు ప్రతి నియోజకవర్గంలో బూతు కమిటీల మీటింగ్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్నారు. శుక్రవారం తాండూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితోపాటు బషీరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో రంజిత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు బషీరాబాద్ మండలంలోని ఏకాంబరేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజలు నిర్వహించిన తర్వాత స్ట్రీట్ కార్నర్ మీటింగులలో పాల్గొన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మైల్వార్, ఏక్మమై దామర్చేడ్, నవల్గ, గొట్టిగ కుర్ధు కాశీంపూర్, మంతటి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించగా కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రంజిత్ రెడ్డి ప్రసంగించారు. రానున్న రోజుల్లో జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఆ వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి ఆరు గ్యారంటీలు తీసుకువస్తుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేయాలన్నారు. కాగా, ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే రైతులకు రుణమాఫీ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడుతూ చేవెళ్ల నియోజకవర్గం ప్రగతి బాటలు వేస్తామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభ గారు, ఎంపీపీ అరుణ ప్రసాద్ రెడ్డి గారు, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నాకు ఒక్క అవకాశం ఇవ్వండి - అభివృద్ధి చేసి చూపిస్తా : రాగిడి లక్ష్మారెడ్డి



మల్కాజ్ గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ పాషా. మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్ గిరి ప్రజలారా ఆలోచించండి ఆగం కాకండి. నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి. మల్కాజ్ గిరిని అభివృద్ధి చేసి చూపిస్తా. మీకు ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటా. కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి చేసుకుందాం. ఈ కార్యక్రమంలో సూడుగు మహేందర్ డివిజన్ అధ్యక్షులు, బద్రుద్దీన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ , గ్రీన్ బార్టు, ఇంద్రయ్య కంటెస్టెడ్ కార్పొరేటర్, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల తరలింపును పరిశీలించిన కలెక్టర్ : అనురాగ్ జయంతి



సిరిసిల్ల, ఏప్రిల్ 19 : ఫస్ట్ రాండమైజేషన్లో భాగంగాహా సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపును కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం పరిశీలించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ ఈ వీ ఎం గోడౌన్ నుంచి సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూమ్ లకుహా ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.హా తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లకు తరలించాలని సూచించారు. సిరిసిల్ల నియోజకవర్గానికి కంట్రోల్ యూనిట్స్ 358, బ్యాలెట్ యూనిట్స్ 358, వీ వీ ప్యాట్లు 401, వేములవాడ నియోజకవర్గానికి కంట్రోల్ యూనిట్స్ 325, బ్యాలెట్ యూనిట్స్ 325, వీ వీ ప్యాట్లు 364 కేటాయించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ సిరిసిల్ల, వేములవాడ ఆర్టీవోలు రమేష్, రాజేశ్వర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి క్యామ మల్లేష్

## ప్రచారంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే గ్యాదర్ కిషోర్





లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం అనంతరం రోడ్ షో హైదరాబాద్ తుంగతుర్తి ఏప్రిల్ 19 తెలంగాణ నుండి ఫోకస్ జరగనున్న ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నేతృత్వంలో తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి లోని యోగానంద లక్ష్మీ నారసింహస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం రోడ్ షో నిర్వహించారు పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి క్యామ మల్లేష్...ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ,సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. జడ్పీ చైర్మన్ లు గుజ్జ దీపికా యుగేందర్ రావు,, సందీప్ రెడ్డి.మాజీ పార్లమెంట్ సభ్యులు లింగయ్య యాదవ్ లు.. మ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్..పాల్గొన్నారు. జగదీష్ రెడ్డి.. మాట్లాడుతూ ఏ సర్వే చూసినా ప్రజల్లో పార్టీకి అనూహ్యంగా మద్దతు పెరిగిందని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు..10 సీట్ల బిఆర్ఎస్ గెలుస్తుందని అన్నారు...పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ లో తన్నులాటాలు ఎక్కువై ఒకరినొకరు గుద్దుకుంటారని, వాళ్లకు వల్లే వెన్నుపోటు పొడుచుకుంటారని అన్నారు.. బిఆర్ఎస్ లేకుండా చేయడం ఎవ్వరి తరం కాదని, చంద్రబాబు లాంటి రకాసులను తన్ని తరిమేసిన చరిత్ర బి ఆర్ఎస్ పార్టీదని అన్నారు... పాలన చేయమంటే తప్పించుకొని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్ అని అన్నారు... కేసీఆర్ బస్ యాత్రలతో వార్ వన్ సైడ్ అవుతుందని అన్నారు..రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కరువు తాండవం చేస్తున్నదని ,. నీళ్లు ఇవ్వమంటే కాంగ్రెస్ నాయకులు తప్పించుకు తిరిగుతున్నారని అన్నారు..యెదుల్లాంటి నాయకులకు కేసీఆర్ టికెట్లు ఇచ్చారని, ప్రజల్లో స్పందన చూస్తుంటే సంతోషం గా ఉందని అన్నారు.. మాస్ లిడార్ , బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్ నిర్మలమైన మనస్సు గలవారని, అందరిని అక్కున చేర్చుకొని ఆదరిస్తారని జగదీష్ రెడ్డి అన్నారు..

# చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన కుటుంబ సభ్యులు



( రాజేంద్రనగర్ - ఏప్రిల్ 19) తెలంగాణ నుండి ఫోకస్ : చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి తరపున శుక్రవారం ఆయన కుమారులు కాసాని వీరేష్, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జి.నాగేందర్ గౌడ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

మరో రెండు దఫాల్లో నామినేషన్ వేయనున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేరు మీద శుక్రవారం మంచి ముహూర్తం ఉన్నందున ఆయన తరపున కుమారులు కాసాని వీరేష్, సాయి రాజేంద్రప్రసాద్ ఒక సెట్ నామినేషన్ను రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ జి.నాగేందర్ గౌడ్, కేంద్ర మత్స్యకారుల బోర్డు డైరెక్టర్, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్, సీనియర్ నాయకులు మేకల భిక్షపతి ముదిరాజ్ లతో కలిసి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంకకు అందేశారు. కాగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో దఫాలో ఈ నెల 22న రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నెల 25న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేసేందుకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఏర్పాట్లులిచేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు

చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీ.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి తరపున శుక్రవారం ఆయన కుమారులు కాసాని వీరేష్, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు జి.నాగేందర్ గౌడ్, చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక గారికి ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు .

# ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది కాంగ్రెస్ పార్టీ



కెసిఆర్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందాయి. పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. ఆత్మీయ సమ్మేళనం లో శుక్రవారం పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ వరంగల్ హనుమకొండ ఏప్రిల్ 19 తెలంగాణ నుండి ఫోకస్ భారత రాష్ట్ర సమితి వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అధికారం లో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటము లో విఫలం అయ్యింది అని విమర్శించారు. నేను ఎంపీ గా గెలిచిన ఒక కార్యకర్త వలే పనిచేస్తానని అని అన్నారు. పార్టీ నీ నాయకత్వాన్ని మోసం చేసి వెళ్లిన నాయకులకు తగిన బుద్ధి ఓటు రూపం లో చెప్పాలి అని సూచించారు. బీఅరెస్ పార్టీ నుండి గెలిచి అధికారం కోసం పార్టీ మారిన కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చెయ్యి నేను జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తా ఇద్దరం కలిసి పోటీ చేద్దాం అని సవాల్ విసిరారు. నాకు పోటీ కడియం శ్రీహరి తోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యతోటి కాదు అని అన్నారు. కేసీఆర్ కు భారత రాష్ట్ర సమితి పార్టీ కి ద్రోహం చేసిన వారిని ప్రజా క్షేత్రం లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలే పని చేసి వరంగల్ లో గెలిచి కెసిఆర్ కు గిఫ్ట్ గా ఇద్దాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



హుస్నాబాద్ నియోజకవర్గం పోతారం గ్రామంలో శుభమ్ గార్డెన్స్ లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు,మానకొండూరు ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్,కాంగ్రెస్ నాయకులు శ్రీ వెలిచాల రాజేందర్ గార్ల తో కలసి పాల్గొన్న ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.